క్లుప్తంగా

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

ఆలేరురూరల్ : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను తెలిపే పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మి, ఉపాధ్యాయులు సత్యవతి, జోసెఫ్, లింగేశ్వరరావు, శ్రీధర్, లక్ష్మన్, సుకన్య పాల్గొన్నారు.

డీపీఆర్ఓకు సన్మానం



డీపీఆర్ఓ అరుంధతిని సన్మానిస్తున్న కలెక్టర్ హనుమంతరావు, జర్నలిస్టులు

భువనగిరిటౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లా పౌర సమాచార అధికారి అరుంధతిని సోమవారం కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మహిళా జిల్లా అధికారిని సన్మానించిన టీయూడబ్ల్యూజే నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతం శెట్టి కరుణాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్, అక్రిడేషన్ కమిటీ మెంబర్ ఎలిమినేటి జహంగీర్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు రాయగిరి మల్లేశం, నాయకులు కందుకూరు సోమయ్య, మెరుగు చెన్నయ్య మల్లేశం, ఎండీ జమాలొద్దీన్, మెరుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం, సాదువెల్లి గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను సోమవారం అఖిల భారత రైతు కూలి సంఘం, సీపీఐ(ఎంఎల్) నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం ఎండిన పంటలను పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడివయ్య, బేజాడి కుమార్, జనార్ధన్, సహదేవ్, బాబు, మల్లయ్య, రాములు, చంద్రయ్య, వెంకటయ్య, రాంరెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని ధర్నా

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని దోతిగూడెం గ్రామ పరిధిలోని కెమిక్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కం పెనీ ఎదుట సోమవారం కంపెనీ ఉద్యోగులు, కార్మికులు ధర్నా చేశారు. కంపెనీ గేట్ మూసివేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగి పుల్లారెడ్డి, యుగేందర్‌రెడ్డి, ఉద్యోగులు మధుసూధన్‌రెడ్డి, జంగయ్య, సంజయ్‌కుమార్, రవీంద్రబాబు, సురేశ్, కిషోర్, చారి, నర్సింహారావు, వీరస్వామి, సంతోష్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు బట్టు రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన ఈ సమావేశంలో మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ సర్పంచ్ లు కొండ స్వామి, ఎదునూరు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాయ కృష్ణ, కొండ అశోక్, మాతయ్యపాల్గొన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

భూదాన్‌పోచంపల్లి : రైతు భరోసా నిధుల విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెక్క దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో రైతు సంఘం మండల 2వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సుర్కంటి సాయిరెడ్డి, అధ్యక్షుడిగా కంటె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా సంగెం గణేశ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బోడ సుదర్శన్, భూషన్, పబ్బు యాదయ్య, సుర్కంటి సాయిరెడ్డి, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్‌జీటీయూ) నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి దశరథ, జిల్లా, రాష్ట్ర బాధ్యులు రాములు, సత్తయ్య, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా కృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బాలబాబు, లక్ష్మి, ప్రధానకార్యదర్శిగా శ్రీధర్, కోశాధికారిగా అనంతలక్ష్మి, కార్యదర్శులు గా మాధవీలత, మాధవి, కార్యనిర్వాహణ కా ర్యదర్శిగా శ్రీనివాస్, జిల్లాకార్యవర్గ సభ్యులు గా అనిత, నళిని, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వాణిశ్రీ, కార్యవర్గసభ్యులుగా శ్యామ్‌కుమార్, శ్రీలత, జగదీశ్వర్, నర్మద, ప్రత్యేక సలహా దారులుగా సుచిత, రాధిక, రాజిరెడ్డి ఎన్నికయ్యారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- బీటీ రోడ్లుగా మారనున్న కంకర, మట్టి రోడ్లు
- సీఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.11.63కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



బీటీ రోడ్డుగా మారనున్న వంకమామిడి, శేరిల్లా మట్టిరోడ్డు

భూదాన్‌పోచంపల్లి : గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుంది. మండలంలోని పలు గ్రామాలకు వెళ్లేందుకు ఉన్న కంకర, మట్టి రోడ్లను బీటీరోడ్లుగా మార్చేందుకు అవసరమైన నిధులు మంజూరయ్యాయి. మండలంలో మొత్తం 16.2 కిలోమీటర్ల మట్టి రోడ్లను బీటీగా మార్చేందుకు ప్రభుత్వం సీఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.11.63 కోట్ల మంజూరు చేసింది. ఈ పనులు చేపట్టేందుకు టెండర్లు కూడ పూర్తయ్యాయి. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బీటీరోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. త్వరలో పనులు కూడా ప్రారంభం కానుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తగ్గనున్న దూరాభారం..

గ్రామాలకు వెళ్లే పలు లింక్ రోడ్లు బీటీ రోడ్లుగా మారితే సమీప మండలాలు, గ్రామాలకు వెళ్లడానికి దూరాభారం తగ్గనుంది. వంకమామిడి – శేరిల్లా మధ్య ఉన్న మట్టి రోడ్డు ప్రస్తుతం కంపచెట్లతో నిండి వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉంది. ఆయా గ్రామాల ప్రజలు వయా జిబ్లక్‌పల్లి, దోతిగూడెం మీదుగా 12కిలోమీటర్లు ప్రయాణించి చౌటుప్పల్‌కు వెళ్తున్నారు. ఈ రోడ్డు బీటీగా మారితే చౌటుప్పల్‌కు వెళ్లడానికి ఐదు కిలోమీటర్ల దూరాభారం తగ్గుతుంది. అదేవిధంగా నారాయణగిరి నుంచి దేశ్‌ముఖి రోడ్డు పూర్తయితే దేశ్‌ముఖి గ్రామ ప్రజలకు మండల కేంద్రానికి రావడానికి 7 కిలోమీటర్ల దూరభారం తగ్గుతుంది. అబ్దుల్లానగర్ కప్రాయిపల్లి రోడ్డు పూర్తయితే కప్రాయిపల్లి గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావడానికి 5 కిలోమీటర్ల దూర భారం తగ్గనుంది. ప్రస్తుతం ఈ గ్రామ ప్రజలు వయా జూలూరు మీదుగా పోచంపల్లికి వస్తున్నారు. జగత్‌పల్లి జంగంవారిగూడెం రోడ్డు పూర్తయితే రెండు గ్రామాలకు ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. నారాయణగిరి ఎక్స్ రోడ్డు నుంచి మోడల్‌స్కూల్ వరకు బీటీ రోడ్డు పూర్తయితే విద్యార్థులు వర్షాకాలంలో పడుతున్న ఇబ్బందులు తొలగనున్నాయి.

బీటీగా మారనున్న రోడ్లు ఇవే..

- పోచంపల్లి– కొత్తగూడెం ఆర్‌అండ్‌బీ మెయిన్ రోడ్డు నుంచి మోడల్‌స్కూల్ వరకు రూ. 1.10కోట్లతో 1.1 కిలోమీటర్ల బీటీ నిర్మాణం
- రూ. 1.40 కోట్లతో జగత్‌పల్లి – జంగంవారిగూడెం వరకు 1.5 కిలోమీటర్లు.
- రూ. 3.35 కోట్ల వ్యయంతో అబ్దుల్‌నగర్ –వయా కప్రాయిపల్లి మీదుగా రుద్రవెల్లి బ్రిడ్జి వరకు 4.8 కిలోమీటర్లు.
- రూ.2.11 కోట్లతో వంకమామిడి నుంచి శేరిల్లా వరకు 3.8 కిలోమీటర్లు
- రూ. 3.67 కోట్ల వ్యయంతో నారాయణగిరి నుంచి వయా కోనుగుండు నుంచి దేశ్‌ముఖి వరకు 5 కిలోమీటర్లు

దూరం తగ్గుతుంది



“వివిధ పనుల నిమిత్తం చౌటుప్పల్‌కు వెళ్లాలంటే జిబ్లక్‌పల్లి మీదుగా 12 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. వంకమామిడి– శేరిల్లా రోడ్డు పూర్తయితే చౌటుప్పల్‌కు వెళ్లడానికి 5 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రోడ్డు పూర్తయితే ఈ రూట్‌లో బస్సు సర్వీస్ నడిపించే అవకాశం ఉంది.

– మచ్చ శ్రీనివాస్, వంకమామిడి

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



“మండలంలోని రోడ్ల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే సానుకూలంగా స్పందించారు. వెంటనే ప్రభుత్వం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్ల నిర్మాణాలకు మొత్తం రూ.11.63 కోట్లు మంజూరు చేయించారు. లింక్ రోడ్లు పూర్తయితే రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం.

– కొట్టం కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ

త్వరలో పనులను ప్రారంభిస్తాం.



“మండలంలోని పలు గ్రామాలకు మధ్య ఉన్న లింక్ రోడ్లను బీటీగా మార్చేందుకు రూ. 11.63 కోట్లు మంజూరు చేసింది. ప్రాసెస్ దశలో ఉన్న అగ్రిమెంట్లు పూర్తి కాగానే పనులను ప్రారంభిస్తాం. 12.3 ఫీట్ల వెడల్పుతో బీటీ రోడ్లను నిర్మిస్తున్నాం. అగ్రిమెంట్ ప్రకారం ఏడాదిలోపు పనులను పూర్తి చేసే విధంగా కృషి చేస్తాం.

– ప్రసాద్, స్పెషల్ ఏఈ

వాజ్‌పేయి ఆశయ సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ఆకుల విజయ

భువనగిరి : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, నాయకులు పట్నం కపిల్, యాదిరెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్,రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్, వట్టిపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, నర్ల నర్సింగ్ రావు, పట్నం రోజా, చందా మహేందర్ గుప్తా, లావణ్య, వెంకటేశ్వర్లురావు పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి

యాదగిరిగుట్ట రూరల్: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ ఆల్‌ఇండియా కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను సోమవారం నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో వాజ్‌పేయి ప్రారంభించిన భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, కన్వీనర్ జహంగీర్, పాశం భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, గుంటిపల్లి మహేశ్వరి, సత్యనారాయణ, మహేందర్, ప్రసాద్, శ్యామ్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

మోత్కూరు : ప్రభుత్వ పాఠశాలలో చదవుకుంటున్న విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సుంకరనేని సురేష్‌బాబు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన భోజనశాలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ దబ్బెటి శైలజ, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, అఖిలపక్షం నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, కొణతం నాగార్జున్‌రెడ్డి, అన్నెపు వెంకట్, దామరోజు సత్యనారాయణచారి, మెతుకు అంజయ్య, పూర్వ విద్యార్థులు గుజ్జ సోమనర్సయ్య, మొగుళ్లపల్లి సోమయ్య, బయ్యని రాజు, ఉపాధ్యాయులు అరవిందరాయుడు, రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి



ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులతో దివీస్ ప్రతినిధులు

చౌటుప్పల్ : విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ నిరంతరం కృషి చేస్తుందని దివీస్ లేబోరేటరీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ జి.బాలకిషోర్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎంపిక చేసిన 50మంది విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులను సోమవారం దివీస్ పరిశ్రమ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో అంకిరెడ్డిగూడెం, పంతంగి గ్రామాల సర్పంచ్‌లు ముద్దం సుమిత్ర, బాతరాజు సత్యం, దివీస్ సీనియర్ మేనేజర్లు సీహెచ్.వీరయ్య, కె.శివప్రసాద్, గోపి, సాయికృష్ణ ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండలంలోని ఆరూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 –01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, యాదయ్య, రాములు, రామేష్, పోషణాచారి, పూర్వ విద్యార్థులు రెబ్బాసు నర్సింహ, కృష్ణ, శేఖర్ రెడ్డి, వేణు, ఉపేంద్ర చారి, గణేష్, మంజుల, రేవతి, అర్చన, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ ఉపాధ్యాయులు సఫియాబేగం, విజయ వెంకన్న, నాగమణి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసచారి, శ్రీనివాస్, సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్, జగదీష్‌రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం

మోత్కూరు : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పాటిమట్ల ఎక్స్ రోడ్డు వద్ద దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మోత్కూరు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, పల్లెర్ల భాస్కర్, తిప్పర్తి రాయప్ప, ధర్మయ్య, మెరుగు నర్సింహమ్మారెడ్డి, బర్రె కిష్టయ్య, పల్లపు సమ్మయ్య, డెంకల నరేష్, గుండు యాదగిరి, వెంకట్‌రెడ్డి, బీసు శ్రవణ్, చల్ల యాదయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చలివేంద్రం ప్రారంభం

బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట్ గ్రామంలో మొలుగు బాలమణి–నర్సయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ శ్రీశైలం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు చీర్ల రాజేశ్వర్, పోశంరెడ్డి, కిష్టయ్య, రాజు, నాగేందర్ రెడ్డి, మొలుగు బాబు, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

చిన్నకొండూర్‌లో పశు వైద్యశిబిరం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో బయోటెక్నాలజీ విభాగం పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల శాస్త్రవేత్త వెంకటరమణ, డాక్టర్లు కళ్యాణి, గోపాల్, విశ్వేశ్వర్, రమేష్, పశు వైద్యాధికారి పృథ్వీరాజ్, శ్రీధర్‌రెడ్డి, వెంకన్న, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

మోత్కూరు : ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రి దంత వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రణవ్, కోమలి, రుథ్విక్, సాయినాథ్, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్యామల, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

వలిగొండ : మండలంలోని మాందాపురంలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సోలిపురం సాగర్ రెడ్డి, పలుసం నవీన్, కుసంగి స్వామీ, కుసంగి రాములు, దేశపాక బాబు, పలుసం శివ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంఐఎస్ నాగా ర్జున, సీఆర్‌పీ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనం మాజీ అటెండర్ ఆరెల్ల కిష్టయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని రాజీవ్ స్మారక ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం పరామర్శించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహ ఉన్నారు.

బాధిత రైతులకు అండగా ఉంటాం

యాదగిరిగుట్ట : మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన ఎర్ర అయిలయ్య అనే వ్యక్తి ఎమ్మెల్యే పేరు చెప్పుకుని రాజాపేట మండలం రఘునాథపురంలో భూములు కబ్జా చేస్తున్నాడని బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆరోపించారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఆయన బాధిత రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రఘునాథపురం గ్రామానికి చెందిన రైతుల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాజాపేట మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, యూత్ అధ్యక్షుడు పల్లె సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

నిరసనలకు నిషేధం విధించడం తగదు

మోత్కూరు : ఓయూలో నిరసనలకు నిషేధం విధించడం ప్రజా స్వామ్యాన్ని ఖూని చేయడమేనని ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు మర్రి అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని వినతి

మోత్కూరు : బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరుతూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు ఆధ్వర్యంలో పలువురు చేనత నాయకులు సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, ముఖ్య సలహాదారులు కూరరమేష్, సలహాదారులు శంకరయ్య ఉన్నారు.

పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



బొమ్మలరామారం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాజాపేట : పాడిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, సీనియర్ నాయకుడు గాండ్ల నర్సింగరావులు అన్నారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో పాడిరైతుల సమస్యలపై తహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, సిద్దేశ్వర్, వీరయ్య, సిద్దులు, రామచంద్రం, శేఖర్‌రెడ్డి, వినోద్, బీరయ్య, మధు, శంకర్, ఐరేణి నవీన్, మార్క శివ, పూస రాజు, సోమసాని చంద్రం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ అన్నారు. సోమవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలబోయిన రవిశంకర్, గుండ్ల గోపాల్, ఎల్లాగౌడ్, భాస్కర్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దీరావత్ నర్సింహ, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తగ్గించిన పాల సేకరణ ధర వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాశీనాథ్, ఇంద్రారెడ్డి, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, సూర్యపవన్, స్వామి, నరసింహరావు, గడ్డం స్వామి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారాస్వామి, నంద గంగేష్, భోగ శ్రీనివాస్, వడ్డెమాన్ నరేందర్, శ్రీనివాస, పూల హనుమంతు, రాజు, సురేష్, తోట మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సమస్యలపై సీపీఎం చేపట్టిన పోరుబాటను సోమవారం మండలంలోని కనుముకుల పరిధిలోని రేగులకుంట, భీమనపల్లి గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి సీపీఎం సభ్యుడు మంచాల మధు, కల్కూరి భిక్షపతి, మల్లేశ్, లలిత, బోరమ్మ, ఇందిరమ్మ, శంకరమ్మ, జంగయ్య, పుష్పలత, పురుషోత్తం, సుగుణమ్మ, భూపాల్‌రెడ్డి, అయిల్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం స్టేజీ నుంచి రహీంఖాన్‌పేట వరకు ప్రమాదకరంగా ఉన్న కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా తుక్కాపురం–రహీంఖాన్‌పేట రోడ్డుపై సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, రమేష్, కన్నెబోయిన ఐలయ్య, జె. సత్యం, కేశవులు, సామ వెంకట్‌రెడ్డి, బుగ్గరాములు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన దీక్ష సోమవారం కొనసాగింది.దీక్షకు బోయ సంజీవ, చింతల సాయిలు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, తూర్పింటి యాదయ్య, గ్యార కిష్టయ్య, ఆరుట్ల లింగస్వామి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో లింగస్వామి, శ్రావణ్, శంకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఎస్సీ వర్గీకరణ చట్టం ఏర్పాటు తరువాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూసోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. టీపీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలెంల నరేందర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు, నాయకులు కందుకూరి సోమన్న నాయకులు గూడెపుపాండు, పరమేష్, బాలెంల నరేష్, గజెల్లి రవి, అమోద్య, మల్లేష్, అబ్బులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఎండీ షఫీయొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి, పందుల భిక్షపతి, నాయకులు చంద్రయ్య, అనిల్, పవన్, బాబు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం



రశీదు అందజేస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంతలో మౌలిక వసతులు కల్పిస్తామని ఎంపీడీఓ జె. రాములు నాయక్ అన్నారు. సోమవారం సాక్షి దినపత్రికలో సంత డబ్బులు పక్కదారి అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. సోమవారం జరిగిన సంతను ఆయన పరిశీలించారు. చిరువ్యాపారుల నుంచి సంత పన్ను వసూలు చేసి రశీదులు అందజేశారు. ఆయన వెంట సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి, కార్యదర్శి ఆనంద్‌కుమార్ ఉన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలోని పాతగుట్ట రోడ్డు నుంచి వంగపల్లికి వెళ్లే యాదగిరిపల్లి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. సోమవారం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, భానుచందర్, ప్రభాకర్, మందోజి నరేష్, బోడ బుచ్చిబాబు, శ్యాంసుందర్, రంగ సత్యం, కర్రె లక్ష్మయ్య, అలేటి కర్ణ, పలుగుల సురేష్ పాల్గొన్నారు.


హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఎంపిక



బలికె తరుణ్

రామన్నపేట : తెలంగాణ సంక్షేమ వసతి గృహాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగ నియామక ఫలితా లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) సోమవారం విడుదల చేసింది. ఈ ఫలి తాల్లో మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బలికె నర్సింహ– మహేశ్వరిల పెద్ద కుమారుడైన బలికె తరుణ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. తరుణ్ రాష్ట్రస్థాయిలో 32, ఐదవజోనల్‌లో ఐదవ ర్యాంకు సాధించాడు.

మల్లాపురం వాసి..



బుచ్చిరెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగ నియామక ఫలితాల ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) సోమవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన గిరెడ్డి బుచ్చిరెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. బుచ్చిరెడ్డి పలువురు గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

భువనగిరి : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులకు విజిబుల్ పోలింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కుమారస్వామి, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



కలశాలు తీసుకుని వస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి 108 కళశాలతో పాలాభిషేకం చేశారు. ఉదయం హోమం, పూర్ణాహుతి, బలిహరణం, మంత్రపుష్పములు, మంగళశాసనములు, తీర్థప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ దంపతులు, దేవాలయకమిటీ చైర్మన్ గుండ్ల రమేష్, ధర్మకర్తలు దేవిగారి ధనుంజయ్య, మోడెపు అశోక్‌గౌడ్, ఎం. రాముకుమార్, గోదాసు శ్రీనివాస్, మనెప్ప దానయ్య, రవి, దోరగండ్ల ప్రభాకర్, ప్రభాకర్, సుగుణమ్మ మల్లయ్య, దనలక్ష్మి పాండు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, కమిటీ సభ్యులు బయ్యని రాజు, బుర్ర యాదయ్య, అరవిందరాయుడు, గుండు శ్రీను, అన్నెపు నర్సింహ, జంగ కొమురయ్య, మర్రి ఆనంద్, అంజయ్య, శేఖరాచారి, భిక్షపతి, నరేందర్, ఉప్పలయ్య, శివ, బుర్ర కృష్ణ, నర్సింహా చారి పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో రిటైర్డ్ ఎంఈఓ మన్నె అంజయ్య, ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేషం, శ్రీనివాస్, రవి, మధు, రాములు, వెంకటేష్, నర్సింహ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నూతన కమిటీతో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలుగా కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహ, వర్కాల వెన్నెల రవిలు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్, మాణిక్యం, భూపాల్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.